ప్రజాశక్తి
ఆదివారం 22 సెప్టెంబర్ 2024
5
శ్రీ సత్యసాయి

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-రొద్దం

ఈ నెల 5వ తేదీ మండలంలోని పెద్ద గువ్వలపల్లి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు సరస్వతమ్మ జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. దీంతో ఆమెను శనివారం వారి స్కూల్‌లో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సరస్వతమ్మ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, గోపాల్, భ్రమరాంబ, సలీం, ఫణిరాజ్‌శర్మ, జయసుధ, లక్ష్మణమూర్తి, రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రమాదాలకు నిలయంగా బైపాస్ రోడ్డు

నిర్లక్ష్యం వీడని విద్యుత్, ఆర్ అండ్ బి అధికారులు
ప్రమాదపుటంచున విద్యుత్ స్తంభాలు

రహమత్ పురంలో రహదారి పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని మేళాపురానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో గత ఆదివారం బెంగళూరుకు బయలుదేరాడు. ఆయన తన ఇంటి నుంచి బయలుదేరి బైపాస్ రోడ్డు మీదుగా వెళుతున్నాడు. బైపాస్ రోడ్డులో ఉన్న టూ టౌన్ స్టేషన్‌కు కూత వేటు దూరం వెళ్లే సరికి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్‌స్తంభానికి కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీ కొనడంతో కారు నుజ్జు...నుజ్జు అయింది. అందులో ఉన్న వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఈ రోడ్డులో చాలా ప్రమాదాలు జరిగాయి. నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్న అటు విద్యుత్ శాఖ అధికారులు... ఇటు ఆర్ అండ్ బి అధికారులు ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో ఆ రహదారి ప్రమదాలకు నిలయంగా మారింది.

విద్యుత్ శాఖ అధికారులు రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మర్‌ర్లు ఏర్పాటు చేసే సమయంలో స్థలం ఎవరిది అని అడగరు, అనుమతులు తీసుకోరు. అయితే వాటి వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని.వాటిని అక్కడి నుంచి తొలగించాలని కోరితే షిఫ్టింగ్ చార్జీల పేరుతో లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. అది ప్రవేటు వ్యక్తులు అయినా....ప్రభుత్వం అయిన చెల్లించాల్సిందే. చెల్లించక పోతే ఆ స్తంభాలను అక్కడి నుంచి తొలగించరు. ఇలా విద్యుత్ శాఖ అధికారులు జాతీయ రహదారులతో పాటు పట్టణంలో ఉన్న అంతర్గత రహదారుల పక్కన విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. గత 5 సంవత్సరాల క్రితం పెనుకొండ మీద నుంచి వచ్చే వాహనాలను పట్టణంలో రాకుండా గరునాథ్ టాకీస్ పక్క నుంచి పట్టుగూళ్ల మార్కెట్, రహమత్ పురం సర్కిల్ మీదుగా ఆటో నగర్, భగీరథ సర్కిల్ మీదుగా బెంగళూరు రోడ్డులోకి కలుపుతు బైపాస్ రోడ్డును ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేసింది. అయితే ఆ సమయంలో రోడ్డు పక్కన విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేశారు. దాని కన్నా ముందే రహమత్ పురం రైల్వే స్టేషన్ సమీపంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. వాటిని తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికి వాటిని తొలగించ లేదు. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. తమకు ఎందుకు అన్న చందంగా రెండు శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో అభం శుభం తెలియని వారు వాటికి ఢీకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఆర్ అండ్ బి శాఖ వారు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మర్లను తొలగించాలని గతంలోనే విద్యుత్ శాఖ వారికి కోరారు. అయితే విద్యుత్ శాఖ నిబంధనల మేరకు షిఫ్టింగ్ చార్జీలను చెల్లిస్తే వాటిని అక్కడి నుంచి తొలగిస్తామని వారు చెప్పినట్లు సమాచారం. పట్టణంలోని అంతర్గత రహదారుల అభివృద్ధిలో భాగంగా 2018లో వాసవి ధర్మశాల రోడ్డును మున్సిపల్ శాఖ అధికారులు వెడల్పు చేసి రోడ్డు వేశారు. ఆ సమయంలో సకాలంలో విద్యుత్ స్తంభాలను అధికారులు తొలగించక పోవడంతో ఆ స్తంభాలు ప్రస్తుతం రోడ్డు మధ్యలోకి వచ్చాయి. దీంతో పాటు రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా ఆ రోడ్డుకు ఇరు వైపులా ఉన్న విద్యుత్ స్తంభాలతో పాటు ట్రాన్స్ ఫార్మర్లు తొలగించాలని కోరుతు దాదాపు 18 నెలల క్రితం విద్యుత్ శాఖ వారికి సుమారు రూ. 11లక్షల వరకు మున్సిపల్ శాఖ వారు చెల్లించారు. ఆ సమయంలో వారు రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికి నూతనంగా నిర్మాణం చేసిన విద్యుత్ స్తంభాలకు లైన్లు లాగలేదు. రెండు స్తంభాలు అక్కడే ఉన్నాయి. ఇలా పట్టణంలో చాల ప్రాంతాలలో ఇదే సమస్య ఉంది.

విద్యుత్ శాఖలో వింత నిబంధన

పురపాలక శాఖ పరిధిలోని కాని, పంచాయతీ పరిధిలో కాని ఒక నివాసగృహం నిర్మాణం చేయాలంటే తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలి. దీంతో పాటు పురపాలక, పంచాయతీ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదలాల్సి ఉంది. కనీసం చిన్న షెడ్డు నిర్మాణం చేయాలన్న అనుమతులు తప్పని సరి తీసుకోవాల్సి ఉంది.విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ లైన్లు లాగే సమయంలో, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసే సమయంలో స్థలం ఎవరిదనిఆరా తీసి, వారి అనుమతులు తీసుకుని ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ వారు ఎవరితోను అనుమతులు తీసుకోరు. అయితే రోడ్డు విస్తరణ సమయంలో వాటిని తొలగించాలని ఆయా శాఖల అధికారులు కోరితే వింత నిబంధనలు చెప్పడంతో పాటు వాటిని అక్కడి నుంచి తొలగించాలంటే షిఫ్టింగ్ చార్జీలను చెల్లించాలని చెబుతున్నారు. విద్యుత్ శాఖలో ఉన్న వింత నిబంధనలతో మున్సిపల్, పంచాయితీ, ఆర్ అండ్ శాఖ అధికారులు షిఫ్టింగ్ చార్జీలు చెల్లించ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలు సడలిస్తే తప్ప రహదారుల అభివృద్ధి జరగదు.

శిథిలావస్థకు చేరిన విద్యుత్‌స్తంభం

ఉత్కంఠభరితంగా దులీప్ ట్రోఫీ పోటీలు

సెంచరీకి చేరువలో తెలుగు తేజం
అర్ధ సెంచరీ చేసిన శ్రేయస్ అయ్యర్
బ్యాటింగ్‌లో రాణించిన పరాగ్, రావత్

ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం క్రీడాగ్రామంలో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఆఖరి మ్యాచులు రసవత్తరంగా మారాయి. మూడవ రోజు ఆటలో భాగంగా శనివారం ఇండియా - బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా - డి జట్టు ఆటగాడు రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మరో పది పరుగులు చేస్తే టోర్నీలో రెండో సెంచరీకు చేరువకానున్నాడు. ఇండియా - డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అర్ధ సెంచరీ చేశాడు. ఇండియా- బీ జట్టులో ఆల్‌రౌండ్ వాషింగ్‌టన్ సుందర్ అర్ధ సెంచరీ చేశాడు. ఇండియా- సీతో జరిగిన మరో మ్యాచ్‌లో ఇండియా- ఏ జట్టు క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్‌రావత్ అర్ధ సెంచరీలతో రాణించారు. ఆదివారం చివరి రోజు ఆట జరగనుంది.

రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్.. ఇండియా డీ 244/5

ఇండియా డీ జట్టు క్రీడాకారుడు రిక్కీభుయ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఆంధ్ర కుర్రాడు చూడచక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించాడు. కేవలం 87 బంతుల్లో 10 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సహాయంతో 90 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నాడు. రిక్కీ భుయికి తోడుగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 50 (7 ఫోర్లు, ఒక సిక్సర్), సంజు సామ్సన్ 45 (5 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. దేవదత్ పడిక్కిల్ 3, శ్రీకర్ భరత్ 2 పరుగులతో నిరాశపరిచ్చారు. దీంతో ఆటముగిసే సమయానికి ఇండియా- డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. ఇండియా- బీ బౌలర్లు ముకేష్ కుమార్ 3, నవదీప్‌షైనీ 2 వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు ఉదయం ఓవర్‌నైట్ స్కోర్ 210/6తో ప్రారంభించిన ఇండియా- బీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 282 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టులో వాషింగ్‌టన్ సుందర్ 82 (7 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశాడు. ఇండియా- డీ జట్టు బౌలర్లలో సౌరభ్‌కుమార్ 5, అర్ష్‌దీప్ సింగ్ 3, ఆదిత్యథాకరే 2 వికెట్లు తీసుకున్నాడు. ప్రస్తుతం ఇండియా-డీ జట్టు 311 పరుగుల ఆధిక్యతతో ఉంది.

ఆకట్టుకున్న పరాగ్, శాశ్వత్ రావత్.. ఇండియా- ఏ 270/6

మరో మైదానంలో ఇండియా - ఎ, ఇండియా - సిజట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా ఏ క్రీడాకారులు రియాన్ పరాగ్, శాశ్వత్ రావత్ అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నారు. రియాన్ పరాగ్ 101 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 73, శాశ్వత్ రావత్ 67 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 53 పరుగులు చేశారు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 34, కుమార్ కుషగ్ర 40 పరుగులు చేశారు. ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది. ఇండియా సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్, గౌరవ్‌కుమార్, మనవ్ సుతార్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అంతకుముందు ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఓర్‌నైట్ స్కోర్ 216/7తో ప్రారంభించి 71 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అభిషేక్ పోరెల్ 82 పరుగులు చేశాడు. ఇండియా ఏ బౌలర్లు అవేష్‌ఖాన్, అకీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు. ప్రస్తుతం ఇండియా ఏ జట్టు 333 పరుగుల ఆధిక్యంలో ఉంది.

వైసిపి నాయకుడు మక్బూల్ అహ్మద్‌పై కేసు

చీటింగ్, ఫోర్జరీ పత్రాల మార్పిడిపై మరో ఆరుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కదిరి టౌన్

గత ఎన్నికల్లోకదిరి వైసిపి అభ్యర్థిగా పోటీచేసిన బిఎస్ మక్బూల్ అహ్మద్‌తో పాటు మరో ఆరుగురిపై ఫోర్జరీ, చీటింగ్ పత్రాల మార్పిడి కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు... కడప జిల్లా పులివెందులకు చెందిన ప్రస్తుతంకదిరిలో నివసిస్తున్న బీవీ రమణా రెడ్డితో పాటు మరో ఐదుగురు పిట్టర్ పౌల్, పరికి షామీర్ , ఎస్ ముస్తఫా,కె అర్షద్ భాషా,మహమ్మద్ ముస్తఫా 2005 సంవత్సరంలో కదిరి పట్టణంలోని చర్చికి సంబంధించిన స్థలాన్ని రూ. 20 లక్షలకు కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి రూ. 18 లక్షల నగదును అడ్వాన్స్‌గా ఇచ్చి అగ్రిమెంట్ చేసుకున్నారు. అయితే అడ్వాన్స్ తీసుకున్న ఆ స్థలం వారు ఆ స్థలాన్ని విక్రయించడానికి నిరాకరించారు. దీంతో రమణా రెడ్డి, మరో ఐదుగురు కలసి అనంతపురము జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీంతో 2007లో జిల్లా కోర్టు స్వయంగా రంగంలోకి దిగి ఆరుగురికి కలిపి అనంతపురంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు రిజిస్టేషన్ చేయించి ఇచ్చింది. ఈ నేపథ్యంలో 2008 సంవత్సరములో రమణా రెడ్డికి తెలియకుండా పిట్టర్ పౌల్, పరికి షామీర్ , ఎస్ ముస్తఫా,కె అర్షద్ భాషా,మహమ్మద్ ముస్తఫా ఉద్దేశపూర్వకంగా ఫోర్జరీ పత్రాలలో హిందూపురానికి చెందిన ఇనయతుల్లా అనే వ్యక్తికి విక్రయించారు. కదిరి వైసిపి అభ్యర్థి మాక్బుల్ అహమ్మద్, అలాగే కదిరికి చెందిన లక్షినారాయణ ఇరువురు కూడా రిజిస్ట్రేషన్ సమయములో సాక్షి సంతకాలు చేశారు. వీరితో పాటు ఆస్థలానికి సంబంధించిన అన్ని విషయాలు తెలిసిన డాక్యుమెంట్ రైటర్ జి. సలీం బాషా ఉరఫ్ అన్వర్ బాషా ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి విక్రయించినట్లు బాధితుడు రమణా రెడ్డి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు.

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, తదితరులు

విప్లవంలా 'స్వచ్ఛత హి సేవ' : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని విప్లవంలా కొనసాగించాలని కలెక్టర్ టిఎస్. చేతన్ అన్నారు. పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా 5వ రోజు శనివారం కలెక్టర్ టీఎస్ చేతన్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిసరాలను మున్సిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఒక కార్యక్రమం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు భాగస్వామ్యంతో నిర్వహించాలన్నారు. జిల్లా, పట్టణ, మండల, గ్రామ, వీధి, మన ఇల్లు, కార్యాలయం ఇలా అన్నిచోట్ల ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. స్వచ్ఛత పట్ల మన స్వభావంలో, సంస్కారంలో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. పారిశుధ్యకార్మికులకు ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, గ్రీన్ అంబాసిడర్లకు హెల్త్ చెకప్ లు లాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నెలలో ఒకరోజు కలెక్టరేట్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆరు రోజులపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిని ప్రతి ఇంటికి చేరవేయడమే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని అన్ని మండల పరిధిలోని సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

పుట్టపర్తి క్రైమ్ : జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్, డిపో మేనేజర్ ఈనయతుల్లా ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తి బస్ స్టేషన్, డిపో ప్రాంగణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేసి కుర్చీలు, బల్లలకు రంగులు వేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బస్ డిపోలు, స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపిటిఒ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఎస్పీ వి.రత్న ఆదేశాల శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, విద్యార్థినులు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు ఉంచరాదని తెలిపారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు తమ పరిధిలోని హైవేలలో రేడియం స్టిక్కర్లను రోడ్డుకు వైపులా, ప్రమాద కూడళ్లలో ఏర్పాటు చేశారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

వైసిపి శ్రేణులు ఎవరూ అధైర్య పడొద్దు.. అండగా నేనున్నానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ భరోసా ఇచ్చారు. పట్టణంలోని జిఐసి కాలనీలో నివాసం ఉంటున్న సీనియర్ పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి కుమారుడు వికాస్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఆమె శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మాజీ ఎంపీటీసీ మరళి, పట్టణ మహిళా నాయకురాలు సుశీలమ్మలను పరామర్శించారు. వైసిపి మండల కన్వీనర్ నాగలూరు బాబు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా నాగలూరు గ్రామంలో వెళ్లి బాబును పరామర్శించారు. అడదాకులపల్లి సర్పంచి అలివేలమ్మ వెంకటరామిరెడ్డిని పరామర్శించారు. ఆమె వెంట నాయకులు పొగాకు రామచంద్ర, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ నరసింహా, గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఉన్నారు.

ప్రకృతి వైపరీత్యం.. పాలకుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రకృతి వైపరీత్యం ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం వెరిసి అనంతపురం జిల్లావాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ ఏడాది ఒక నెల మంచి వర్షాలు మరో నెల వర్షాభావం నెలకొంటోంది. జూన్‌లో నెలలో అధిక వర్షాలు, జులై నెలలో వర్షాభావం. ఆగస్టులో మళ్లీ అధిక వర్షపాతం. సెప్టెంబరులో తిరిగి వర్షాభావం. ఇలా అన్ని విధాలుగా ప్రకృతి వైపరీత్యం నెలకొంది. వీటి నడుమ పంటల సాగు చేయడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. కీలకమైన జులై నెలలో వర్షాభావంతో పంటల సాగు జరగలేదు. యాభై శాతం కూడా విత్తనం పడలేదు. ఆగస్టులో వర్షాలు పడినప్పటికీ వేరుశనగ పంట సాగుకు సమయం పూర్తయింది. దీంతో ఈ ఏడాది రైతులకు వర్షాలొచ్చినా సాగుకు అనుకూలమైన సమయంలో రాకపోవడంతో కరువులాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఇక పాలకుల నిర్లక్ష్యంతో సాగునీటికి ఇక్కట్లు తప్పడం లేదు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాకు సాగునీటి వసతి కూడా చాలా తక్కువగా ఉండటం గమనార్హం. ఈ ఏడాది ప్రధాన డ్యాములన్నింటిలోనూ నీరుంది. నీరు అధికమై నదిలో వృధాగా పోతున్నా జిల్లాకు అధికంగా తీసుకునేందుకు వీల్లేకుండా ఉంది.తుంగభద్ర డ్యామ్ ఇప్పటికి రెండు సార్లు నిండింది. సుమారు 300 టిఎంసిలకుపైగా నీళ్ల డ్యామ్‌కు వచ్చాయి. అయితే ఈ డ్యామ్ నుంచి అనంతపురం జిల్లాకు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా నీళ్లొస్తాయి. ఈఏడాది అదనంగా నీళ్ల మాత్రం తీసుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ సామర్థ్యం రెండు వేల క్యూసెక్కులకుపైగా ఉన్నా గరిష్టంగా 1800 క్యూసెక్కులకు మించి తీసుకోలేకపోతున్నారు. ఎందుకంటే తుంగభద్ర

ఎగువ ప్రధాన కాలువ శిథిలావస్థకు చేరింది. ఎక్కువ నీళ్లు డ్రా చేస్తే గండిపడే అవకాశముంది. దీంతో నీరు పరిమితంగానే తీసుకుంటున్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దామషా పద్ధతిలోనున్న 32 టిఎంసిల నీళ్లు కూడా తీసుకోలేకపోవడం గమనార్హం. ఈ కాలువ ఆధునీకరణ చేపట్టేందుకు 2008లో పనులు ప్రారంభించారు. క్రాప్ హాలిడే లేకుండా 2012 నాటికే పూర్తి చేయాల్సి ఉంది. రూ.480 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.300 కోట్ల వరకు ఖర్చు పెట్టారు. అయితే దశాబ్దకాలమైనా పనులు పూర్తవలేదు. 2019లో ఈ పనులను రద్దు చేశారు. మరో ఐదేళ్ల పనులు చేపట్టేందుకు వీల్లేదని రద్దు చేసిన జీవోలో ఉత్తర్వులిచ్చారు. అయితే ఈ విషయం అప్పటి ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు తెలుసుకోవడం గమనార్హం. ఈ వారంలో జరిగిన సాగునీటి సలహా మండలి సమవేశంలో ఈ అంశాన్ని కొత్తగా తెలుసుకోవడం, దాన్ని రద్దు చేస్తామని ప్రకటించడం గమనార్హం. అయితే ఇప్పటికైనా ఈ పనులను చేపడతారా లేదా అన్న దానిపై మాత్రం స్పష్టతనివ్వలేదు. ఇక హంద్రీనీవా విషయంలోనూ అదే రకంగా నడుస్తోంది. ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతామని ప్రకటించారు. కాని టెండరు దశలోనే ఆగింది. ఈ ప్రవాహ సామర్థ్యాన్ని గడిచిన ఐదేళ్లలో పూర్తి చేసుంటే ఈసారి వరదల సమయంలో అనంతపురం జిల్లాకు పుష్కలంగా నీరు తీసుకునే అవకాశముండేది. కాని పూర్తికాకపోవడంతో రెండు వేల క్యూసెక్కుల్లోపే తీసుకోవాల్సి వస్తోంది. నేడు జలవనరుల శాఖ మంత్రి రాయలసీమలో ప్రాజెక్టుల పరిశీలనకు వస్తున్నారు.ఈ సమయంలోనైనా ఈ రెండు ప్రాజెక్టు పనుల పురోగతిపై దృష్టి సారిస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఒకవైపు వర్షాలు సకాలంలో లేక రైతులు నష్టపోతుంటే,,మరోవైపు నీరున్నా పంటలకు ఇవ్వలేని పరిస్థితులు మరోవైపు ఉన్నాయి. రానున్న ఐదేళ్లలోనైనా పాలకులు అనంతపురం జిల్లాలోని ప్రాజెక్టులపై దృష్టి సారిస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఇక ఈ వారంలో చోటు చేసుకున్న ప్రదానమైన అంశాల్లో సాగునీటి సలహా మండలి సమావేశం. ఒకటి. ఈ సమావేశంలో సాగునీటిపై చర్చించి రైతులకు నీటి విడుదలపై నిర్ణయాలు చేశారు. ఇక ఈ వారంలో చోటు చేసుకున్న ప్రధానమైన వాటిల్లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు. రెండు రోజులపాటు అనంతపురం నగరంలో జరిగాయి. ఇందులో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రముఖులు విచ్చేశారు. ఈ మహాసభలో రాష్ట్రంలో సైన్సు ఉద్యమం ప్రాముఖ్యతతోపాటు , రాబోయే రోజుల్లో ప్రజల్లోకి సైంటిఫిక్ టెంపరును ఏ విధంగా తీసుకెళ్లాలన్నది చర్చించారు. అందుకు అవసరమైన ప్రణాళికలను ఈ రెండు రోజుల్లో చర్చించి నిర్ణయించారు.

అండర్-19 ఫుట్ బాల్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ఎంజిఎం క్రీడా మైదానంలో శనివారం అండర్-19 ఫుట్‌బాల్ బాల, బాలికల జట్లను జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. హాజరైన క్రీడాకారుల్లో ప్రతిభ చాటిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో పాల్గొంటారని సెక్రటరీ తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంఇఒ గంగప్ప, హెచ్ఎం సామ్రాజ్యం, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు లోకనాథ్, విలియమ్స్, ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ సలీం, ఆర్‌డిటి కోచ్ అంజలి, కె.రామాంజనేయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

బత్తలపల్లి : ప్రభుత్వం నుంచి సబ్సిడీ, పంటల బీమా పొందాలంటే రైతులందరూ విధిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాదికారి సుబ్బారావు సూచించారు. ఆయన శనివారం మండలంలోని గంటాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న నాగేంద్రమ్మ పొలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధ్యమని తెలిపారు. అలాగే పంట నమోదు వల్ల భవిష్యత్‌లో పంటను అమ్మకోవడానికి, ప్రకతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగితే రైతులకు పరిహారం అందుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే వరి నాట్లు పూర్తయ్యాయన్నారు. ముందుగా వరినాట్లు వేయడం వల్ల రాబోయే రోజుల్లో వచ్చే తుఫానుల నుంచి పంటలను కాపాడుకోవచ్చునన్నారు. పంట నమోదు, ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏవో ఓబిరెడ్డి తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన

రొద్దం : మండలంలోని లోచర్ల గ్రామంలో శనివారం టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ, అనంత శక్తి సీఈఓ లావణ్య, అధ్యక్షురాలు సుశీలమ్మ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి దుర్గాశక్తి సీఈఓ కవిత హాజరయ్యారు. మహాశక్తి గురించి క్రిష్టమ్మ, న్యాయ సలహా కేంద్రం కమిటీ గురించి నాగరత్నమ్మ వివరించారు. బాల్యవివాహాలు, గృహ హింస, నిర్ణయాధికారంపై సొసైటీ సిబ్బంది నాటిక రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహాశక్తి పాలకవర్గం, న్యాయ సలహాకేంద్రం, సొసైటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఏమి సాధించారని సంబరాలు..?

వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-పెనుకొండ

'ఇది మంచి ప్రభుత్వం' కాదు.. ప్రజలను ముంచిన ప్రభుత్వమని జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విమర్శించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వంద రోజుల్లో ఏమి సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేసి ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అన్నారు. తిరుమల లడ్డు వివాదం చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. రాజకీయ దురుద్దేశంతోనే తిరుమల లడ్డు వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చక చిల్లర రాజకీయాలు చేస్తోందన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తే వాటిని ప్రయివేటుపరం చేసేందుకు పూనుకుందన్నారు. మంత్రి సవిత ఇలాకాలో వైద్య కళాశాలను ప్రయివేటుపరం చేస్తుంటే ఆమె నోరు మెదకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో ఈ వంద రోజుల్లో ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో నాయకులు పొగాకు రామచంద్ర, ప్రకాష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ నర్సింహులు, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మహమ్మద్ అయూబ్, సద్దాం, బోయ బాబు, గణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

నేడు ఉచిత వైద్య శిబిరం.. మంత్రి రాక

గోరంట్ల : పట్టణంలోని వాసవీ మహల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు బలరామ్ గుప్తా తెలిపారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ బెంగళూరులోని ఆర్‌వి హాస్పిటల్ వైద్యులు వైద్య సేవలు అందిస్తారని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత హాజరవుతారని టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు.

24న జాబ్‌మేళా : ఎమ్మెల్యే

కదిరి అర్బన్ : ఎపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ స్థానిక ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులన్నారు. జాబ్ మేళాలో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు.

పోలీస్ స్టేషన్ల తనిఖీ

గాండ్లపెంట : స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం కదిరి డీఎస్పీ వీరనారాయణ స్వామి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో శాంతిభద్రతలపై దృష్టి సారించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని ఎస్ఐ కృష్ణవేణిని ఆదేశించారు. డీఎస్పీ వెంట రూరల్ సిఐ నాగేందర్, ఎఎస్ఐ రంగనాయక, శ్రీనివాసులు, భాస్కర్, రాజు, శ్రీనివాసులు, బాషా ఉన్నారు.

నంబులపూలకుంట : స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఎస్పీ వెంట కదిరి రూరల్ సిఐ నాగేంద్ర, ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నారాయణరెడ్డికి హిందీ భాష సేవా పురస్కారం

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని కోగిర జడ్పీ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయుడు జాబిలి చాంద్‌బాషా ఆధ్వర్యంలో శనివారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 ఏళ్లుగా హిందీ ఉపాధ్యా యుడిగా పని చేస్తూ ప్రస్తుతం కోగిర స్కూల్‌లో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎస్. నారాయణరెడ్డికి హిందీ భాష సేవా పురస్కారం ప్రదానం చేశారు. నారాయణరెడ్డి హిందీ భాష బోధనలో చేసిన సేవలకు ఈ పురస్కారం అందజేసినట్లు జాబిలి చాంద్‌బాషా తెలపారు. అలాగే జిల్లా స్థాయి హిందీ దివస్‌లో ప్రతిభా పురస్కారాలు పొందిన కోగిర విద్యార్థులు త్రిష, అలేఖ్య, అనూషా, దివ్య, హేమలతల ను అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ జాతిని సమైక్యపరచి భారత పౌరుల్లో దేశభక్తిని పెంపొం దించడంలో హిందీ ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రస్థాయిలో మాతృభాషలను కాపాడుకుం టూనే జాతీయస్థాయిలో హిందీ భాషను రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు వెంకటేశులు, పోతులయ్య, హసీన, రమేష్, రామంజనేయులు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డిని హిందీ భాష సేవా పురస్కారంతో సత్కరిస్తున్న జాబిలి చాంద్‌బాషా

జూడో పోటీలకు ఎంపిక

ధర్మవరం రూరల్ : తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు మండలంలోని చిగిచెర్ల గ్రామ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం తిమ్మారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విక్రాంత్, యశ్వంత్, అఫ్జల్, కావ్యశ్రీ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఆ విద్యార్థులను పిడి ప్రతాప్‌రెడ్డి శనివారం పాఠశాలలో అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు.

జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-అమరాపురం

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ శాంత లక్ష్మి తెలిపారు. మండలంలోని హేమావతి జడ్పీ హైస్కూల్‌లో శనివారం ఆర్‌డిటి, ఐసిడిఎస్ ఆధ్వర్యం లో ఆర్‌డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన 'బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఒ మాట్లాడుతూ ఆడ పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అలాగే బాగా చదువుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. టిడిపి తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినప్పుడే బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపవచ్చునని తెలి పారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, హెచ్‌ఎం విజయలక్ష్మి, ఇఒఆర్‌డి నాగమణి, సచివాలయ సిబ్బంది నరేష్‌బాబు, ఎంపిటిసి ఓంకారప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్యక్రమలో మాట్లాతున్న సిడిపిఒ శాంతలక్ష్మి

నేడు ఎమ్మెల్యే రాజు రాక

ప్రజాశక్తి-అగళి

మండలంలోని కోడిపల్లి పంచాయతీలో ఆదివారం చేపట్టనున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు కుమారస్వామి తెలిపారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో సాధించిన విజయాలపై వారం రోజుల పాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందులో మండల టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

తహశీల్దార్‌కు నాయకుల సన్మానం

ప్రజాశక్తి-కొత్తచెరువు

నూతన తహశీల్దార్ నీలకంఠారెడ్డిని శనివారం మండలంలోని వైసిపి నాయకులు మర్యాద పూర్వ కంగా కలిసి పూలబొకే, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్ మాట్లాడుతూ అందరి సహకారంతో మండల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే విచారణ జరిపి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డప్పరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, దాల్‌మిల్లు సూరి, వాల్మీకి శంకర్, సోమశేఖర్‌రెడ్డి, భాస్కర, అశోక్, విజయ్, శ్రీనివాసులు, రామాంజనేయులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను నీలకంఠారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వరద బాధితులకు శ్రీప్రగతి విద్యానికేతన్ చేయూత

ప్రజాశక్తి-అమడగూరు

విజయవాడ వరద బాధితులకు స్థానిక శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తమ వంతుగా చేయూతనందించారు. సొంతంగా రూ. 7500 నగదు సమకూర్చి స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో శనివారం డిడి తీసి విజయవాడ వరద బాధితుల కోసం సిఎం సహాయ నిధికి పంపినట్లు కరస్పాండెంట్ బి.విజయమ్మ, మంజునాథ్ తెలిపారు.

శ్రీప్రగతి విద్యానికేతన్ యాజమాన్యం, విద్యార్థులు,

విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మండలంలోని వెంకటగారి పల్లి గ్రామ సచివాలయ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను శనివారం జిల్లా వైద్యాధికారులు సందర్శించారు. జిల్లా వైద్య కార్యనిర్వహణ, పర్యవేక్షణ అధికారి డాక్టర్ కెసి.కుళ్లాయప్ప నాయక్ ఆధ్వర్యంలోని జిల్లా టాస్క్ ఫోర్స్ టీం జిల్లా గణాంక అధికారి కళాధర్, ఐడిఎస్‌పి డేటా మేనేజర్ సుబ్బరావు వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే రికార్డులు, రిపోర్టులను పూర్తి స్థాయిలో పరిశీలించారు. రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఎమ్మెల్‌హెచ్పి లక్ష్మినరసమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగజ్యోతి, ఆశా కార్యకర్తలు చెన్నకృష్ణమ్మ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు కేసి కుల్లాయప్ప నాయక్, కళాధర్

ఖైదీలు నేర ప్రవృత్తి మానుకోవాలి: జడ్జి

ప్రజాశక్తి-హిందూపురం

నేరం చేసి జైలుకు వెళ్లడం వల్ల కుటుంబం మర్యాద పోతుందని, ఇకనైనా నేర ప్రవృత్తి మానుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మాని పాటి శ్రీధర్ సూచించారు. ఆమె శనివారం స్థానిక సబ్ జైలును సందర్శించి సౌకర్యాలు, తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో నేరం చేసి జైలు పాలవ్వడం వల్ల మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. బయటకు వెళ్లిన తర్వాత ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. జైలులో భోజనం, నీరు, తదిత సదుపాయాలపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్ జైలు అధికారి అంజి నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది జి.శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు ప్రసాద్ రెడ్డి, సంతోషి కుమారి, అబ్దుల్లా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న న్యాయమూర్తి శ్రీధర్

వైఫల్యాలు విజయానికి సోపానాలు

ప్రజాశక్తి-హిందూపురం

వైఫల్యాల వెంటే విజయం ఉంటుందని హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పరిగి మండలంలోని కొడిగెనహళ్లి బిసి బాలుర వసతి గృహంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఎప్పుడైనా విఫలం చెందితే నిరాశకు గురి కాకుండా మరింత పోరాట పటిమతో ముందుకెళ్తే విజయం సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకొని సమాజం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చిన్నయ్య బాబు, న్యాయవాది సంతోషి కుమారి, ఎఎస్ఐ జయకళ, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది శారద పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-హిందూపురం

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం రూరల్ మండలంలోని గోళాపురం, తూమకుంట గ్రామాల్లో మురుగు కాలువలు, రోడ్లను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్త చెదారం వేయరాదని సూచించారు.

మున్సిపల్ కార్మికులకు పిపి కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఛైర్మన్ ఓబులపతి అధ్యక్షతన కార్మికులకు పిపి కిట్లు పంపిణీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ 'స్వచ్ఛత హి సేవ'లో భాగంగా పరిసరాలు పరిశుభ్రం చేసేటప్పుడు కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా పిపి కిట్లు పంపిణీ చేశామన్నారు. అలాగే కార్మికులకు జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ఇది బాధ్యతాయుత ప్రజల ప్రభుత్వం

ప్రజాశక్తి-సోమందేపల్లి

వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని మంత్రి సవిత తెలిపారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె మండలంలో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అందులో గుడిపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు, సోమందేపల్లిలో రూ. 32 లక్షలతో జడ్పీ హైస్కూల్ ప్రహరీ, గుడ్డం నాగేపల్లి నుంచి సబ్ స్టేషన్ వరకు రూ. 1.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో సవాళ్ళు, ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీల మేరకు బాధ్యతాయుతంగా ప్రజలందరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కమీషన్ల కోసమే వైసిపి నేతలు తిరుమల లడ్డు నాణ్యతలో రాజీపడ్డారని విమర్శించారు. కార్యక్రమం మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, సర్పంచి నరసింహమూర్తి, నాయకులు డివి ఆంజనేయులు, నీరుగంటి చంద్ర, వెంకటరమణ, భానుకీర్తి, సంజీవరెడ్డి, రామకృష్ణ, కడపల్లి రంగప్ప, రమణప్ప, అమరప్ప, మురళి, హరికృష్ణ, వెంకటేష్, కిష్టప్ప, జనసేన నాయకులు నాగరాజు, గంగాధర్, బోరు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి సవిత భూమిపూజ

భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

సంపద సృష్టించి అభివృద్ధి చేస్తున్న ఏకైక సిఎం చంద్రబాబు : ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రంలో సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్న ఏకైక సిఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తెలిపారు. రొళ్ల మండలంలోని హొట్టెబెట్ట గ్రామంలో శనివారం చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికర సమితి కన్వీనర్ పాండురంగప్ప, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వంద రోజుల్లో మడకశిర నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు, వక్క మార్కెట్ మంజూరు, మడకశిరను పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు నాంది పలికామన్నారు. వైసిపి పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు తిరుపతి వెంకన్న పవిత్రతను మంటగలిపారని విమర్శించారు. రొళ్ల మండలంలో శ్రీనిధి సంఘం సభ్యులకు రూ. 3.23 కోట్లు, ఉన్నతి సంఘం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వడ్డీ లేని రూ. 50 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల కన్వీనర్ దాసిరెడ్డి, కార్యదర్శి ఈరన్న, నాయకులు గురుమూర్తి, భరత్, సిద్ధగంగప్ప, కృష్ణమూర్తి, రామకృష్ణ, కిష్టప్ప, పాల్గొన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఏర్పాటు చేసిన గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో వారు పాల్గొని ఆశీర్వదించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కెజిబివి తనిఖీ

అమరాపురం : స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సందర్శించారు. బాలికలకు నాణ్యమైన విద్య, భోజనం అందేలా చూడాలని ఎస్ఒకు సూచించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసు కొన్నారు. బాగా చేదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వారి వెంట టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, నాయకులు ఉన్నారు.

మహిళా సంఘాలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, గుండుమల

ఎమ్మెల్యేకి విద్యార్థిని తల్లిదండ్రుల కృతజ్ఞతలు

గుడిబండ : మండలంలోని బైరేపల్లి గ్రామ దళితవాడకు చెందిన చైత్ర అనంతపురం నగరంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ నాలుగో సంవత్సరం చదువుతోంది. ఆమె చదువు కోసం ఇటీవల ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సొంత డబ్బులతో చైత్రకు ల్యాప్ టాప్ అందజేశారు. శనివారం ఎమ్మెల్యే రొళ్ల మండలంలోని హొట్టేబెట్ట గ్రామంలో ఓ సమావేశానికి రాగా చైత్ర తల్లిదండ్రులు ఎమ్మెల్యేని కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీర్చడమే సిఎం చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. వారు శనివారం ఉదయం పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి, స్థానికులతో కలిసి ఉదయం అల్పాహారం భుజించారు. అలాగే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం పంపిణీ చేసే ఆహారంపై నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టారన్నారు. కొత్తచెరువులో కూడా త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ సర్కిల్‌లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే, మాజీ మంత్రి సందర్శించారు. గదులు అసౌకర్యంగా ఉండడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులు, వార్డెన్‌ను ఆదేశించారు. అనంతరం పట్టణంలోకి వచ్చిన ఎమ్మెల్యే రోడ్లపై చెత్త చెదారం, మురుగునీరు ఉండడంపై మండిపడ్డారు. రోడ్లన్నీ శుభ్రంగా ఉంచాలని చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, డిఈ నరసింహమూర్తి, హెల్త్ అసిస్టెంట్ నటరాజ్, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మహమ్మద్ రఫీ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు పోతప్ప, ఉన్నారు.

బాలుర వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సింధూర, పల్లె రఘునాథరెడ్డి

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-తలుపుల

ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ వరకూ ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులు, నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మండలానికి హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకొచ్చే బాధ్యత తనదే అన్నారు. అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఈవోపిఆర్‌డి శకుంతల, ఎపిఎం బాబ్జి, వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, జయరాంశెట్టి, రామకృష్ణారెడ్డి, ఆవుల మనోహర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ముబారక్, శంకర్, ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కందికుంట 'చాయ్ పే' చర్చ

కదిరిటౌన్ : నిరంతరం ప్రజల కోసం పాటుపడతానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. పట్టణంలోని వలిసాబ్ రోడ్డులో ఉన్న ఓ టీ షాప్‌లో శనివారం ఎమ్మెల్యే 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారం అడ్డుపెట్టుకొని క్రిస్టియన్ల ఆస్తులను కొల్లగొట్టి, ప్రభుత్వ భూములు దోచేసి, అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారు ఎన్నికల అనంతరం అధికారం కోల్పోగానే పరారయ్యారని ఎద్దేవా చేశారు. అక్రమ లే అవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని, అందుకే కూటమి అధికారంలోకి రాగానే అక్రమ లే అవుట్లపై దృష్టి సారించామన్నారు.

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

గాండ్లపెంట : మండలంలోని గొడ్డు వెలగల పంచాయతీలోని నీరుకుంట్లపల్లి నుంచి వీరన్నగట్టుపల్లి వరకూ రోడ్డు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రూ. 50 లక్షలతో 1.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని వీటిని త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.రామానాయక్, వాల్మీకి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు పవన్ కుమార్ రెడ్డి, నాయకులు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, ప్రసాద్, కేశవరెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-చిలమత్తూరు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఎస్ఐ మునీర్ అహ్మద్ సూచించారు. స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు జడ్పీ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, దానికి క్రమశిక్షణ జోడిస్తే మెరుగన ఫలితాలు ఉంటాయన్నారు. సినిమాలు, సెల్‌ఫోన్ ప్రభావం నుంచి బయటపడి సరైన మార్గంలో నడవాలన్నారు. చట్టం పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసైతే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వివేకానంద, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురజాడ వెంకట అప్పారావు జయంతి

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

గురజాడ వెంకట అప్పారావు జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప మాట్లాడుతూ గురజాడ వాడుక భాష వ్యాప్తికి(వ్యవహారిక భాష)కి ఉద్యమించారన్నారు. తెలుగు అధ్యాపకులు దేవిశెట్టి రామన్న మాట్లాడుతూ గురజాడ సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపటానికి విశేష కృషి చేసిన సాహితీవేత్త అన్నారు. ఆయన రచనల గురించి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు యశోదరాణి, హరిప్రసాద్, ప్రతాప్, నారాయణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాడ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప

నేరాలు ఘోరాలు

గొల్లపల్లి రిజర్వాయర్‌లో పడి వ్యక్తి ఆత్మహత్య

పెనుకొండ : మూర్ఛ వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. కియా పోలీసులు తెలిపిన వివరాలు... కర్నాటకలోని పావగడకు చెందిన సంతోష్‌కుమార్(58) ప్రయివేటు టీచర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న సంతోష్ కుమార్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దీంతో శనివారం గొల్లపల్లి రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడికి భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు జయంత్, తండ్రి జావప్ప ఉన్నారు. కియా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రాణాలు కాపాడిన పోలీసులు

హిందూపురం : కుటుంబ కలహాల వల్ల ఓ వివాహిత ఆత్మహత్య చేసుకోవాలని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పైకి వెళ్లింది. గమనించిన స్థానికులు 100కు ఫోన్ చేసి సమచారం ఇవ్వడంతో టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం సిబ్బందిని అప్రమత్తం చేశారు. దీంతో సిబ్బంది అక్కడికి చేరుకుని ఆ మహిళ ప్రాణాలను కాపాడారు. అనంతపురం నగరంలోని పాతూరులో నివాసం ఉంటున్న వీరాచారి భార్య శాంత కుటుంబ కలహాలతో నాలుగు రోజుల క్రితం హిందూపురం పట్టణంలో ఉన్న వారి బంధువుల ఇంటికి వచ్చింది. శనివారం ఆత్మహత్య చేసుకోవాలని రైల్వే ట్రాక్‌పైకి వెళ్లింది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లి శాంత ప్రాణాలు కాపాడి స్టేషన్‌కి తీసుకువచ్చారు. మహిళ ప్రాణాలు కాపాడిన టూ టౌన్ సిఐ కరీం, ఎఎస్ఐ మోతిలాల్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములను ఎస్పీ వి.రత్న అభినందించారు.



మహిళను రక్షించినపోలీసులు

ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించండి

ప్రజాశక్తి - యల్లనూరు

తాడిపత్రి వయా యల్లనూరు మీదుగా సింహాద్రిపురం వరకు సాయంత్రం 5 గంటల బస్సు పునరుద్ధరణ తో పాటు ఉన్న సర్వీసులను సమయానికి అనుగుణంగా నడపాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజా రామిరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన తన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాడిపత్రి డిపో మేనేజర్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో యల్లనూరు నుండి తాడిపత్రి కి వెళ్లాలంటే ప్రతి అరగంట కు ఒక బస్సు ఉండేదని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం వున్న బస్సులను తొలగించడం తో ప్రయాణికులతో పాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

బుక్కరాయసముద్రం : ఉచిత గుండె వైద్యశిబిరం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు వినతి

రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల వద్ద పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరచాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆసంఘం తాలూకా ఉపాధ్యక్షుడు మధు, కోశాధికారి దినకర్ తదితరులు శనివారం కమిషనర్‌ను ఆయన చాంబర్లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజులుగా వసతిగృహాల్లోని విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలవు తున్నారన్నారు. కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన ఒక విద్యార్థి డెంగీ వ్యాధికి గురై మృతిచెందాడని గుర్తు చేశారు. వసతిగృహాల వద్ద దోమల బెడద అధికంగా ఉందని, పారిశుధ్యం మెరుగుపరచాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - రాయదుర్గం

హీరేహాళ్ మండలం మల్లపనగుడి పంచాయితీ సర్పంచి బోయ రుద్రేశ్ శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు నివాసంలో రుద్రేశ్‌కు ఎమ్మెల్యే టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డి. హీరేహాళ్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, చర్లపల్లి ఎంపిటిసి మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో సర్పంచి రుద్రేష్ తెలుగుదేశం పార్టీ చేరారు. ఈసందర్భంగా రుద్రేష్ మాట్లాడుతూ మలపనగుడి పంచాయతీని ఎమ్మెల్యే సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని చెప్పారు.

మట్టి అక్రమ తరలింపు ఆపాలి

ఓబులదేవరచెరువు : మండలంలోని ఇనగలూరు గ్రామ పంచాయతీలోని గుట్ట, పోరంబోకు స్థలంలో దాదాపు 60 ఎకరాల్లో మట్టిని అక్రమంగా తరలించారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని శనివారం సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, మండల కార్యదర్శి చలపతి, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

ఎమ్మెల్యే సింధూర, ఎంపి పార్థసారథి, మాజీ మంత్రి పల్లె

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సింధూర, ఎంపి పార్థసారథి

చదువుతోనే ప్రతి ఒక్కరికీ సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఎంపి పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో రూ. 1.145 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత విద్యనభ్యసించాలని సూచించారు. జగన్ ప్రభుత్వంలో 'నాడు-నేడు' కింద రంగులు వేయడం తప్ప విద్యాభివృద్ధికి పాటు పడలేదన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం విద్యార్థులతో పాటు పలువురు నాయకులు రూ. 5లక్షల నగదును ఎమ్మెల్యేకి అందజేశారు. కార్యక్రమంలో డిఇఒ మీనాక్షి, ఎంపిపి పర్వీన్‌బాను, ఎంఇఒలు రమణ, సురేష్‌బాబు, నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, లాయర్ రాజశేఖర్, పిట్టా ఓబుల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీనివాసులు, శివారెడ్డి, జాకీర్‌అహ్మద్, పిట్టా రాజారెడ్డి, చాంద్‌బాషా, షబ్బీర్, అంజనప్ప, నిజాం, షాను, మండీజీ ఆరిఫ్‌ఖాన్, సోదీ నాగరాజు పాల్గొన్నారు.

తిరుమల విశిష్టతను అపవిత్రం చేయడం దుర్మార్గం : ఎంపి

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

జగన్ పాలనలో తిరుమల లడ్డును అపవిత్రం చేయడం దుర్మార్గమని ఎంపి బికె.పార్థసారధి తెలిపారు. ఆయన శనివారం మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ సమాజం మహా ప్రసాదంగా భావించే ప్రసాదం తయారీ ఇతర పదార్థాలు కలపడం దుర్మార్గమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పిట్టా ఓబులరెడ్డి, కృష్ణమూర్తి, రాజారెడ్డి, శివారెడ్డి, సాంబశివారెడ్డి, బోర్ రమణ, పిట్టా రాజారెడ్డి, పిట్టా శివశంకర్‌రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా, ఆరిఫ్‌ఖాన్, సోదీ నాగరాజు, షాను, నిజాం, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : తిరుమల లడ్డు తయారీలో నెయ్యి కల్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి మండల కన్వీనర్ మలిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తేరు కూడలిలో ఫ్ల కార్డులతో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమలలో ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సామకోటి ఆదినారాయణ, చెన్నకృష్ణ, గంగాధర్, బాలు, సయ్యద్‌బాషా, మంజు, సుధీర్, దేవిశెట్టి రామాంజి, సంజీవ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

మండలంలోని టి.కుంట్లపల్లిలో శనివారం టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వంద రోజుల పాలనలో రాష్ట్రం, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, స్టిక్కర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పిట్టా ఓబుల్‌రెడ్డి, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అగళిలో 'ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు' పంపిణీ చేస్తున్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు

హిందూపురం : పట్టణంలోని మోత్కుపల్లిలో టిడిపి మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి 'ఇది మంచి ప్రభుత్వం' కర పత్రాలు పంపిణీ చేశారు. అలాగే 9వ వార్డులో కౌన్సిలర్ మంజుల, 37వ వార్డులో కౌన్సిలర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాగేంద్ర, రవి, నాగరాజు, సచివాలయ అడ్మిన్ హరిప్రియ, సెక్రటరీలు నహీన, లక్ష్మీకళ, అశ్వర్థప్ప, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అగళి : మండలంలోని 13 పంచాయతీల్లో టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం ' కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. అగళిలో జడ్పి టిసి ఉమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టి ఇళ్లకు కరపత్రాలు, స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుమారస్వామి, నాయకులు శివ కుమార్, చిదానంద్, నందకుమార్, నాగరాజు, రంగనాథ్, కృష్ణప్ప, శ్రీరామప్ప, ఎంపిటిసి నాగరాజు, నరసింహమూర్తి, శివకుమార్, లక్ష్మీకాంత్, రమేష్, నాగరాజ్, భూతారాజు, నవీన్, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల : మండలంలోని వానవోలు, బూదిలి, గోరంట్ల, ఎర్రబెల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, అధికారి బాబురావు, మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు బాలకృష్ణచౌదరి, ఈడిగ రవి ఆదినారాయణ, జయరాం, డీలర్లు శ్రీనివాసులు, రాఘవనాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : మండలంలోని జక్కేపల్లి, మెదవాయి గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, నాయకులు నారాయణగౌడ, నరసింహరాజు, బాలాజీ, పార్థసారథి పాల్గొన్నారు.

తనకల్లు : మండలంలోని కొక్కంటి క్రాస్‌లో ఉన్న చంద్రబాబు కాలనీలో టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది ఇంటింటికీ తిరిగి 'ఇది మంచి ప్రభుత్వ' కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగభూషణ, మల్లికార్జున, గోవిందు, జనసేన పార్టీ మండల కన్వీనర్ కెవి.రమణ, పులికంటి నరసింహులు, పులి మహేష్, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిగి : టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. కొడిగెనహళ్లి పంచాయతీలోని పెద్దిరెడ్డిపల్లిలో టిడిపి నాయకులు సోమప్ప, ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి అరుణ రంగనాథ్, సూర్యనారాయణ, సర్పంచి బాలాజీ, లక్ష్మణరావు, డిఎస్ఎల్ శ్రీనివాసులు, నాగరాజు, నాగభూషణం, కంకర శ్రీనివాసులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

27న చలో అనంతపురం : ఎమ్మార్పీఎస్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఈ నెల 27వ తేదీ అనంతపురం నగరంలో ఎపి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించే కృతజ్ఞత యాత్రను జయప్రదం చేయాలని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సాయి ఆరామం లో కృతజ్ఞత యాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎజి.తిప్పయ్య, నాయకులు నరసింహులు, రజినీకాంత్, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఆదిశేషు, నాయకులు సుందర్‌రాజు, నాగరాజు, లక్ష్మయ్య, కుమార్, అంకాలప్ప, శీనప్ప, నరసింహులు, గణేష్, రామంజి, బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మహోత్సవాలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

పౌష్టికాహార మహోత్సవంలో భాగంగా శనివారం అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక సాయిబాబా గుడి ఆవరణలో స్టాల్ ఏర్పాటు చేయగా మంత్రి సవిత సందర్శించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలను సొంత కుటుంబ సభ్యుల్లా భావించి పౌష్టికాహారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పిడి నాగమల్లేశ్వరి, సిడిపిఒ అనురాధ, సూపర్వైజర్లు శుభారాణి, రజిత, సిఐటియు జిల్లా కోశాధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని మోరుబాగల్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిడిపిఒ శాంతలక్ష్మి హాజరై పౌష్టికాహారం, బాల్య వివాహాలు, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేంద్ర, సూపర్వైజర్ కమలమ్మ, ముత్యాలమ్మ, అంగన్వాడీ టీచర్లు మంజుల, రేణుకమ్మ, సవిత, శైలమ్మ, హెల్పర్ నరసమ్మ పాల్గొన్నారు.

నార్పల : మండలంలోని దుగుమర్రి అంగన్వాడీ 1,2 కేంద్రాల్లో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ భారతి సూపర్వైజర్లు సునాలిని, మధుమాలిని, బ్లాక్ కోఆర్డినేటర్ లావణ్య , సర్పంచి శివలక్ష్మి, ఎంపిటిసి శారదమ్మ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. సిడిపిఒ భారతి మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మీదేవి ప్రేమలత హెల్పర్లు అరుణ లక్ష్మి పాల్గొన్నారు.

నార్పలలో డ్రైనేజీలు శుభ్రం

నార్పల : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో డ్రైనేజీలను శుభ్రం చేశారు. స్థానిక దుగుమర్రి రోడ్డు, కొండవంక ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు. తర్వాత పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, ఇఒఆర్‌డి శైలజారాణి, పంచాయతీ కార్యదర్శులు చరణ్, పరశురాం, శ్రీనివాసులు, లక్ష్మేంద్ర, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని వినతి

నార్పల : తాగునీటి సమస్య పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఉద్దిబావి చేను వీధి కాలనీవాసులు శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ దివాకర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో మూడు నెలలుగా తాగునీటి సమస్య నెలకొందన్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులకు కలిసి ఎన్నిమార్లు విన్నవించినా పరిష్కరించలేదన్నారు. వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఎంపిడిఒ స్పందిస్తూ కాలనీలో సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారికి ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి

ప్రజాశక్తి-అనంతపురం

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఎస్‌కెయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు శనివారం కళాశాల ఆవరణలో ప్లాస్టిక్‌ను తొలగించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ జి.వెంకటనాయుడు, ఎస్‌కెయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.మురళీధర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జిజి.సోమశేఖర్, ఎన్‌వైకె సభ్యులు జీవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ పి.సత్యసౌమ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

అనంతపురం రూరల్ : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం, పాపంపేట, కక్కలపల్లి కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలానికి రూ.5.50కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ నిధుల్లో రూ.2.8 కోట్లతో సిసి రోడ్లకు భూమిపూజ, పాపంపేట పంచాయతీ, భాగ్యనగర్‌లో రూ.5లక్షలతో శుద్ధజల తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఒ పుల్లయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.